# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు






ప్రజా స్వామ్యం ఎన్నికలపైనే ఆధారపడి ఉంది : కడియం | 2



సంపుటి : 01 | సంచిక : 231 | వరంగల్ | ఆదివారం, 07 జూన్ 2026 | పేజీలు : 02






# మరో రెండు రోజుల్లో రుతుపవనాలు

## 9న మహిళా సమాఖ్య ఆర్టీసి బస్సులు

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

**జనగామ, పాలకుర్తి వాణి :** మరో రెండు రోజుల్లో రుతుపవనాలు తెలంగాణ రాష్ట్రాన్ని తాకనున్న నేపథ్యంలో జిల్లాలో వరి కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు కలెక్టర్లను అదేశించారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు వరి కొనుగోలు ప్రక్రియ, జూన్ 9న జరిగే మండల మహిళా సమాఖ్య సభ్యులకు ఆర్టీసీ బస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమంపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోంతో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు. జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాల నుంచి తూకం వేసిన వడ్లు వెనువెంటనే లారీల్లో మిల్లులు, గోదాములకు తరలించాలన్నారు. రెండు మూడు రోజుల్లో కొనుగోలు ప్రక్రియ పూర్తి అయ్యే విధంగా చూడాలని సూచించారు. జూన్ 9వ తేదీన హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ లో మండల మహిళా సమాఖ్యలకు ఆర్టీసీ బస్సుల పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో విద్యా శాఖ ఏడీ శ్రీనివాస్, డీసీఓ కరుణ, ఏసిపి భీం శర్మ, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతే ప్రధాన లక్ష్యం

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**



**హనుమకొండ, పాలకుర్తి వాణి:** మహిళ భద్రతే ప్రధాన లక్ష్యంగా పోలీసులు పనిచేస్తారని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా రెవిన్యూ, పోలీసుల ఆధ్వర్యంలో శనివారం ధర్మసాగర్ మండలం పెండ్యాల గ్రామంలో గ్రామ సభను నిర్వహించారు. సీపీ ముందుగా మహిళ భద్రత గురించి మాట్లాడుతూ.. ప్రతి మహిళ ఆత్మస్థైర్యంతో ముందుకు సాగి పోవాలని, ప్రపంచంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని. మహిళలు ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగి పోవాలని, మహిళలు తాము అనుకున్న లక్ష్యాలను సాధించాలంటే ఆత్మ విశ్వాసం అవసరమని, మహిళల భద్రతకై షీ టీం విభాగం పనిచేస్తుందని. ఎవరైనా వేధింపులకు పాల్పడితే మౌనం వీడి పోలీసులకు సమాచారం ఇవ్వాలని, మహిళలు తమ. పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని, పిల్లల అభివృద్ధి లో మహిళల పాత్ర కీలకమని సీపీ చెప్పారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి వాహనదారుడు బాధ్యాయుతంగా వ్యవహరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించగలమని సీపీ తెలిపారు. సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత, కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, ధర్మసాగర్ ఇన్స్ స్పెక్టర్ శ్రీధర్ రావు, స్థానిక సర్పంచ్, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.


WANTED

విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745






# విద్యార్థులకు సర్టిఫికెట్ల పంపిణీ

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగామ జిల్లా ఘనపూర్ స్టేషన్ మున్సిపాలిటీ పరిధిలోని శివునిపల్లి లో హాని కంప్యూటర్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నీల రాకేష్ ఆధ్వర్యంలో విద్యార్థుల శిక్షణ పూర్తి చేసుకున్న సందర్భంగా విద్యార్థులకు కార్యక్రమనికి ముఖ్య అతిథిగా స్టేషన్ఘన్పూర్ ఏసిపి R. భీమా శర్మ హాజరై సర్టిఫికెట్స్ అందజేశారు. ACP భీమా శర్మ పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు తల్లిదండ్రులకు సూచనలను ఇచ్చారు . అనంతరం ACP భీమా శర్మ కి హని కంప్యూటర్ ఎడ్యుకేషన్ తరపున డైరెక్టర్ నీల రాకేష్ జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో హనీ కంప్యూటర్ ఎడ్యుకేషన్ చైర్మన్ నీల వెంకటేశ్వర్లు , కంప్యూటర్ ట్రయినర్స్ సంధ్య , చందర్ , ప్రముఖులు కట్ల సదానందం , మేకల మల్లేశం , నీల సమ్మయ్య , బూర్ల ఉప్పలయ్య , విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# పేదల సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యం

**పాలకుర్తి వాణి, కొడకండ్ల :** కొడకండ్ల మండలం చెరువు ముందు తండా గ్రామ సర్పంచ్ ధరావత్ తుకారం అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేష్ నాయక్ పాల్గొని మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం, గ్రామీణాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు తమ సమస్యలను సురేష్ నాయక్ దృష్టికి తీసుకురాగా, వాటిని పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వివిధ శాఖలకు చెందిన అధికారులు, గ్రామ ప్రజాప్రతినిధులు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.






# దేశంలో ప్రజా స్వామ్యం ఎన్నికలపైనే ఆధారపడి ఉంది

- **రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉంది**
- **నియోజకవర్గంలో సాగునీరు, విద్యా, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత**
- **9న ఉప ముఖ్యమంత్రితో విద్యుత్ సబ్ స్టేషన్ల ప్రారంభోత్సవాలు**
- **ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**పాలకుర్తి వాణి, రఘునాథపల్లి :** బీజేపీ దేశంలో ప్రతిపక్షాలను రాజకీయంగా ఎదుర్కొలేక ఓట్ల తొలగింపుతో అధికారాన్ని కాపాడుకోవాలని ప్రయత్నాలు చేస్తోందని మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. రఘునాథపల్లి మండలం నీడిగొండ లోని సత్య సాయి కన్వెన్షన్ లో నిర్వహించిన స్టేషన్ నియోజకవర్గ పరిధిలోని బూత్ లెవల్ ఏజెంట్స్ (BLA'S) శిక్షణ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం ఎన్నికల పైనే ఆధారపడి ఉందని ఎన్నికలు సక్రమంగా జరిగితేనే ప్రజలకు ప్రజాస్వామ్యంపై నమ్మకం కలుగుతుందని అన్నారు. అప్పుడే ఓటర్లు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు చేసి ప్రభుత్వాలను ఎన్నుకుంటారని తెలిపారు. ఓటర్ల జాబితా సవరణ పేరుతో ప్రతీపక్షాల అనుకూల ఓట్లను తొలగించే ప్రయత్నం చేస్తోందని అన్నారు. ఓటర్ల జాబితా సవరణ జరిగిన మూడు రాష్ట్రాలలో ఎన్నికలలో ముగ్గురు ముఖ్యమంత్రులు ఓడిపోయారని వెల్లడించారు. దీని ద్వారా దేశంలోని అన్ని రాష్ట్రాలలో ప్రతిపక్షాల అనుకూల ఓట్లను తొలగించి బీజేపీ అధికారంలోకి రావాలని చూస్తోందని తెలిపారు. ఈ మధ్య తెలంగాణ బీజేపీ నాయకులు మా తర్వాత టార్గెట్ తెలంగాణ అని అంటున్నారని దానికి కారణం తెలంగాణలో ఓటర్ల జాబితా సవరణ (SIR) జరగడమేనని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని అన్నార. నియోజవర్గంలో కాంగ్రెస్ పార్టీకి మరింత బలం పెరిగిందని, పార్టీ బలంగా ఉందని అన్నారు. నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలకు చెక్ పెట్టేందుకు 7 33/11 కేవి సబ్ స్టేషన్లు నిర్మాణం చేపట్టినట్లు వీటికి ఈ నెల 9న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్, నియోజకవర్గ పార్టీ పరిశీలకులు దుద్దిళ్ల శ్రీనివాస్, బూత్ లెవల్ ఏజెంట్స్ ట్రైనర్ పి. రాజశేఖరరెడ్డి, జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి, హనుమకొండ జిల్లా డీసీసీ అధ్యక్షులు ఇనుగాల వెంకట్రాంరెడ్డి, తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మన్ జంగా రాఘవరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మారుజోడు రాంబాబు, మున్సిపాలిటీ ఛైర్మన్ తాటికొండ వినయ్‌కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, అలాగే జనగామ, హనుమకొండ జిల్లాల కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, ఏడు మండలాల పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, పీఏసీఎస్ ఛైర్మన్లు, దేవస్థాన కమిటీ ఛైర్మన్లు, బూత్ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 99 రోజుల కార్యాచరణపై సమగ్ర చర్చ



**పాలకుర్తి వాణి, దేవరుప్పల :** జనగామ జిల్లా దేవరుప్పుల మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ప్రజా పాలనప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ ఆద్వర్యంలో గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి ప్రజలను భాగస్వామి చేసుకుంటూ ప్రభుత్వ పథకాలను అర్హులందరికీ అందజేసేలా క్షేత్రస్థాయి సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని అన్నారు.ప్రజల సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా మన పనితీరు ఉండాలని తెలిపారు.గ్రామ అభివృద్ధి,గ్రామ సమస్యల గుర్తింపు,పదకాల అమలులో పారదర్శకత పెంపుకోసం సమగ్ర చర్చ జరిపారు.ఈ కార్యక్రమంలో విద్య శాఖ అధికారులు,రెవెన్యూ అధికారులు,ఆరోగ్యశాఖ అధికారులు,ఉప సర్పంచ్ నర్రా కోమలత,పంచాయతీ సెక్రెటరీ, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341